పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి

● ఎంపీడీవో శశికళ

కోల్పూర్ గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో శశికళ

మాగనూర్, అక్టోబర్ 28: మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తైనట్లు ఎంపీడీవో శశికళ అన్నారు. శనివారం ఆమె వడ్వాట్, కోల్పూర్, మందిపల్లి, అడవిసత్యరం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. వృద్ధులు, వికలాంగులకు ర్యాంప్‌లు, టెంట్లు, కుర్చీలు తదితర వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తిరుమలలో బిజ్వారంవాసుల సంకీర్తనలు

భక్తి కీర్తనలు ఆలపిస్తున్న బిజ్వారం భజన మండలి సభ్యులు

ఊట్కూర్, అక్టోబర్ 28: మండలంలోని బిజ్వారం గ్రామానికి చెందిన పడమటి ఆంజనేయ స్వామి భజన మండలి భక్త బృందం శనివారం తిరుమల తిరుపతి ఆలయంలో నిర్వహించిన అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొన్నారు. ఈసందర్భంగా భజన బృందం సభ్యులు కృష్ణయ్య, సుధాకర్‌రెడ్డి, హెచ్.నర్సింహ, నాగిరెడ్డి, రాజమూరి, మారుతి, హన్మిరెడ్డి తదితరులు తమ కీర్తనలతో భక్తులను ఆకట్టుకున్నారు. వేంకటేశ్వర స్వామి కృపతో తమకు గాత్ర కచేరీకి అవకాశం లభించడం ఆనందంగా ఉందని భజన మండలి సభ్యులు తెలిపారు.

రైతన్న సాధికారత కోసమే..

- రూ.8.80కోట్లతో 40 రైతువేదికల నిర్మాణం
- ఉపయోగకరంగా ఉందంటూ రైతుల హర్షం

మక్తల్ మండలం రుద్రసముద్రంలో నిర్మించిన రైతువేదిక

మక్తల్‌టౌన్, అక్టోబర్ 28: వ్యవసాయరంగం అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా రైతుల సాధికారత కోసం నిర్మించిన రైతు వేదికలు ఎంతో సద్వినియోగమవుతున్నాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు వ్యవసాయ రంగంలో నూతనోత్తేజాన్ని కల్పించి, పంటల సాగులో నూతన పద్ధతులపై , మార్కెట్ విధానంపై వ్యావసాయాధికారులు అవగాహన కల్పించ కల్పించడంతో పాటు, ఒకేచోట రైతన్నలు సమూహంగా ఏర్పడి పంటల సాగుపై చర్చించేందుకు రైతువేదికల చక్కటి వేదికగా నిల్చాయంటున్నారు. మక్తల్ నియోజకవర్గంలోని మక్తల్, ఊట్కూర్, నర్వ, మాగనూర్, కృష్ణ మండలాల్లో రూ.8.80 కోట్లతో 40రైతు వేదికలను నిర్మించారు.

మండలాలాల్లో క్లస్టర్ వారిగా రైతువేదికలను నిర్మించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కో రైతువేదిక నిర్మాణానికి రూ.22లక్షలు కేటాయించడంతో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అద్భుతమైన రీతిలో రైతువేధికల నిర్మాణం చేపట్టారు. మక్తల్ మండలంలోని రుద్రసముద్రం, సత్యవార్, గుర్లపల్లి, పస్పుల, కర్ని, గడ్డంపల్లి, మాద్వార్, జల్లేర్, మంథన్‌గౌడ్‌లో రూ.కోటీ 98లక్షలతో రైతువేధికలను నిర్మించారు. కృష్ణ మండలంలో హిందూపూర్, కన్సీ, చేగుంట, ముడుమాల్, గుడేబల్లుర్‌లో రూ.కోటీ 10లక్షలతో, మాగనూర్ మండలం మాగనూర్, కొత్తపల్లి, వర్కూర్, నేరడుగం, వడ్వాట్, అడవిసత్యారం, మందిపల్‌లో రూ.కోటీ 54లక్షలు, నర్వ మండలంలో నర్వ, రాయికోడ్, పాతర్‌చేడ్, కల్వాల్, పెద్దకడ్మూర్, లంకాల్, ఉందేకోడ్‌లో రూ.కోటీ 54లక్షలు, ఊట్కూర్ మండలంలో ఊట్కూర్, చిన్నపొర్ల, పెద్దపొర్ల, పులిమామిడి, పగిడిమర్రి, బిజ్వార్, పెద్దజెట్రం, నిడుగుర్తి, అమీన్‌పూర్, కొల్లూర్‌లో రూ.2కోట్ల20లక్షలు, మరికల్ మండలంలో రూ.44లక్షలతో రెండు రైతువేధికలను నిర్మించారు. ఒక్కో రైతువేదికలో 125 మంది రైతులు సమావేశమయ్యేలా ఏర్పాట్లు చేశారు. రైతువేధికల్లో ఆయా క్లస్టర్ పరిధిలోని రైతులతో వ్యవసాయాధికారులు సమావేశమై నూతన పంటల సాగుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీంతో సాగుపై తమకు మరింత ఆసక్తి పెరుగుతోందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పంటల సాగుపై అద్భుతమైన ప్రణాళికలను రూపొందించి, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ బాసటగా నిలుస్తున్న కేసీఆర్ సార్‌కే తమ మద్దతు అంటూ రైతులు స్పష్టం చేస్తున్నారు.

ఎంతో ఉపయోగ పడుతున్నది

వ్యవసాయ రంగంలో నూతన పంటల సాగుపై వ్యవసాయాధికారుల సూచనలు సలహాలు తీసుకునేందుకు రైతు వేదికలు ఎంతో ఉపయోగపడుతున్నది. తెలంగాణ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం ఇలాంటి వేదికలు ఏర్పాటు చేయడం ఆనందంగా వుంది.

– కిష్టప్ప రైతు, ఉప్పర్‌పల్లి

స్థలం ఉండేదికాదు

గత ప్రభుత్వాల హయాంలో రైతులు ఒకచోట సమావేశం కావాలంటే స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొనేవారం. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటయ్యాక సీఎం కేసీఆర్ రైతన్నల అభివృద్ధి కోసం రైతువేదికలు నిర్మాణం చేపట్టడంతో రైతులంతా ఒకే దగ్గర సమావేశమయ్యేందుకు అన్ని వసతులతో చక్కటి వేదికలు నిర్మించారు.

–మహదేవ్, మాగనూర్

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

ఊట్కూర్, అక్టోబర్ 28: మండలంలోని పులిమామిడి, కొత్తపల్లి, చిన్నపొర్ల, పెద్దపొర్ల గ్రామాల్లో శనివారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వ హించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకుని భక్తి భావాలు పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచులు సూరయ్య గౌడ్, రవి, వాల్మీకి సంఘం నాయకులు పెద్దపొర్ల భీమయ్య, బాలప్ప, చంద్రాములు, ఆంజనేయులు, కుర్మయ్య తదితరుల పాల్గొన్నారు.

అమరచింతలో..

అమరచింత, అక్టోబర్ 28: మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరచింత, ఈర్లదిన్నె, మిట్టనందిమల్ల, క్రిష్ణంపల్లి, చంద్రఘడ్, నాగల్‌కుడ్మూర్, ధర్మాపూర్, పాంరెడ్డిపల్లి, కొంకనోనిపల్లి, సింగంపేట, మస్తీపూర్ గ్రామాల్లో వాల్మీకి సంక్షేమ సంఘం నాయకులు వాల్మీకి మహర్షి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పలు గ్రామాల్లో మోటర్‌బైక్‌ల ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వాల్మీకి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఎం.వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి తోకలి శ్రీనివాసులు, ఎం. ఆంజనేయులు, బడా రాజు, యూత్ కమిటీ గౌవరవాధ్యక్షుడు తోకలి రమేశ్, అధ్యక్షుడు వెంకి, ప్రధాన కార్యదర్శి కడియాల యాదగిరి, కృష్ణంపల్లి వాల్మీకి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బడా రాజు, ప్రధాన కార్యదర్శి సుధాకర్, వెంకటన్న, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో వాల్మీకి చిత్రపటానికి పూజలు చేస్తున్న సంఘం నాయకులు

నర్వలో...

నర్వ, అక్టోబర్ 28: మండల కేంద్రంతో పాటు లంకాల, ఉందెకోడ్, పెద్దకడ్మూర్, కల్వాల, కొత్తపల్లి, జంగంరెడ్డిపల్లి, పాతర్‌చేడ్, రాంంపూర్, రాజుపల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో శనివారం వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి కులస్తులు మండల కేంద్రంలోని వాల్మీకి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దండు అయ్యన్న, వేంకటేశ్వర్‌రావు, గడ్డం నర్సింహ్మ, విష్ణువర్ధన్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, వాల్మీకి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో వాల్మీకి మహర్షి చిత్రపటం వద్ద పూజలు చేస్తున్న నాయకులు

ఆత్మకూరులో...

ఆత్మకూరు, అక్టోబర్ 28: మండలంలోని ఆయా గ్రామాల్లో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూజలు చేశారు. ఆత్మకూరు పట్టణంలోని వాల్మీకి మహర్షి ఆలయంలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రియాదవ్, వైస్‌చైర్మన్ విజయభాస్కరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వాల్మీకి విగ్రహానికి పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాల్మీకుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, వాల్మీకి సంఘం ప్రతినిధులు కౌన్సిలర్ రామకృష్ణ, మండ్ల విజయ్, కొత్తబోయ శేఖర్, డాక్టర్ మురళి, చెట్ల శ్రీనివాస్, సద్దల నాగరాజు, మండ్ల సూరి, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్‌లో...

మాగనూర్, అక్టోబర్ 28: మండలంలో వాల్మీకి సంఘం అధ్వర్యంలో శనివారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో వాల్మీకి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం నాయకులు మాట్లాడుతూ వాల్మీకి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వ హించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్ గౌడ్, అశోక్ గౌడ్, కృష్ణయ్య, శంకర్, వెంకటయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ టోర్నమెంట్‌కు విద్యార్థుల ఎంపిక

నారాయణపేట, అక్టోబర్ 28: ఆల్ఇండియా సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ టోర్నమెంట్‌లో పాలమూరు యూనివర్సిటీ తరపున పాల్గొనే మహిళ, పురుషుల టీంకు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ నారాయణ గౌడ్ శనివారం ప్రకటనలో తెలిపారు. జేఎన్‌టీయూ కాకినాడ, తమిళనాడులోని అలగప్ప యూనివర్సిటీలో నిర్వహించే పోటీల్లో వీర పాల్గొంటారన్నారు. ఎంపికైన క్రీడాకారులు శివకుమార్, అనిత, నిఖితను ప్రిన్సిపాల్ రంగారెడ్డి, శిక్షకులు రాజ్ కుమార్, అధ్యాపక బృందం అభినందించారు.

అందుబాటులో పెసర విత్తనాలు

దామరగిద్ద, అక్టోబర్ 28: పెసర డబ్ల్యూజీజీ 42 రకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయవిస్తరణ అధికారులు అజయ్, గోపాల్ శనివారం ప్రకటనలో తెలిపారు. వితనాలు కావాల్సిన రైతులు పాలెం కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు డాక్టర్ ఆదిశంకర్ 9912604549, ప్రవీణ్ కుమార్ 9494431405 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఏకరూప దుస్తుల పంపిణీ

విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

ఊట్కూర్, అక్టోబర్ 28: మండలంలోని కొత్తపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం టీచర్స్, పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పధానోపాధ్యాయుడు గోపాల్ మట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను పొలం పనులకు పంపొద్దని, క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ఏక రూప దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శాంతమ్మ, ఉపాధ్యాయులు ,తదితరులు పాల్గొన్నారు.